VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 24-01-2024 సంపుటి : 06 సంచిక : 135 పేజీలు : 8 వెల : రూ 3-00

# మహిళా సాధికారతకు దన్నుగా నిలిచాం: సీఎం జగన్





విభారెన్యూస్ జనవరి 23.మహిళా సాధికారికకు సీఎం జగన్మోహన్ రెడ్డి వెన్నుదన్నుగా నిలిచారు.. వైఎస్సార్ ఆసరా నాలుగో విడత నిధుల్ని అనంతపురం జిల్లా ఉరవకొండ లో మంగళవారం ఉరవకొండలో సి ఎమ్ జగన్ మోహన్ రెడ్డి విడుదల చేశారు.అంతకు ముందు అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. నాలుగు సంవత్సరాల క్రితం ప్రభుత్వం ప్రారంభించిన వైయస్సార్ ఆసరా అనే గొప్ప కార్యక్రమాన్ని ఈరోజు ఇక్కడి నుంచి బటన్ నొక్కి ఆ వాగ్దానాన్ని ఈరోజు పూర్తి చేయబోతున్నామని ఆయన తెలిపారు.. 56 నెలల్లో మనం చేసిన ఈ ఒక్క పథకానికి సంబంధించి ఏకంగా ఈరోజు సొమ్ముతో కూడా కలుపుకొంటే అక్షరాలా రూ.25,570 కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు.. రాష్ట్రంలో ఎప్పుడూ చూడని విధంగా 21 శతాబ్దపు ఆధునిక భారతీయ మహిళ మన గడ్డమీద, గడపగడపలోనూ అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో 56 నెల్లలో ప్రతి అడుగూ మీ బిడ్డ ప్రభుత్వం వేసింది. మహిళా సాధికారతకు దన్నుగా ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా 56 నెలల్లో సంక్షేమం, అభివృద్ధిలో తేడా కనిపించే విధంగా అడుగులు పడుతున్నాయని అన్నారు.. అర్హత మాత్రమే ప్రామాణికంగా తీసుకుంటే వివక్షకు, లంచాలకు చోటు లేకుండా ప్రతి పథకం మన రాష్ట్రంలో అమలవుతోంది. అర్హత కేవలం అదే.. ఈరోజు రూ.6,400 కోట్లు పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు నేరుగా ఇచ్చేలా అడుగులు వేస్తున్నాం. ఈ ఒక్క పథకానికి(వైఎస్సార్ ఆసరా) సంబంధించి 25,570 కోట్లు ఈరోజు మనం ఖర్చు చేస్తున్నాం. 79 లక్షల మందికి మంచి జరిగిస్తూ ఇప్పటికే 3 దఫాల్లో రూ.19,178 కోట్లు ఇవ్వడమే కాక, నాలుగో దఫా కింద రూ.6,400 కోట్లు కలుపుకొంటే రూ.25,570 కోట్లు అక్కచెల్లెమ్మల కుటుంబాలకు నేరుగా పోతోంది. ఈ 56 నెలల కాలంలో అక్కచెల్లెమ్మలను చేయి పట్టుకొని నడిపిస్తూ సున్నా వడ్డీ కింద 4968 కోట్లు






నా పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు మీ బిడ్డ ప్రభుత్వం నేరుగా అక్కచెల్లెమ్మలకు ఇచ్చిందన్నారు.వాళ్ల కాళ్ల మీద నిలబెట్టడం కోసం వైయస్సార్ సున్నా వడ్డీ, వైయస్సార్ ఆసరా రెండు కార్యక్రమాలు తీసుకుంటే 31వేల కోట్లు నా అక్కచెల్లెమ్మలకు ఇవ్వగలిగామని గర్వ0గా . ఉందన్నారు గతంలో ఏ పథకం కావాలన్నా మొదట అడిగే ప్రశ్న మీరు ఏ పార్టీ వారు అని? అంతటితో ఆగిపోయేది కాదు జన్మభూమి కమిటీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రి దాకా ప్రతి ఒక్కరికీ లంచాలు. ఈరోజు 2.53 లక్షల కోట్లు ఎక్కడా కులం చూడటం లేదు, మతం, ప్రాంతం, వర్గం, చివరికి మీరు ఏ పార్టీ అని కూడా చూడకుండా మన పార్టీకి ఓటు వేయకపోయినా అర్హత మాత్రమే ప్రమాణికంగా ప్రతి కుటుంబానికి పోతోందని వక్కాణించారు 56 నెలల పాలనలోనే ఒక్క జగనన్న అమ్మ ఒడి అనే పథకం ద్వారా అక్షరాలా 57 లక్షల మంది తల్లులకు (మిగతా 2లో )

# 250 కోట్ల ఏళ్ల క్రితం నాటి కృష్ణశిలపై బాలరాముడి రూపం

న్యూఢిల్లీ: అయోధ్యలో ప్రతిష్టించిన బాలరాముడి విగ్రహాన్నికృష్ణశిలపై చెక్కిన విషయం తెలిసిందే. ఆ నల్ల రాయి వయసు ఎంతో తెలుసా? ఆ బ్లాక్ గ్రానైట్ సుమారు 250 కోట్ల సంవత్సరాల క్రితం ఏర్పడింది. బెంగుళూరులోని నేషనల్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్ డైరెక్టర్ హెచ్ఎస్ వెంకటేశ్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ఆ రాయిపై 51 ఇంచుల ఎత్తైన రాముడిని శిల్పి యోగిరాజ్ అద్భుతంగా చెక్కాడు. ఫిజియో మెకానికల్ పద్ధతి ఆధారంగా కృష్ణశిలపై టెస్టింగ్ నిర్వహించినట్లు వెంకటేశ్ చెప్పారు. భారత్‌లో నిర్మించే డ్యామ్‌లు, న్యూక్లియర్ ప్లాంట్లకు కావాల్సిన రాళ్లను ఎన్ఐఆర్ఎం సంస్థ టెస్టింగ్ చేస్తుంది.ఆ నల్లటి గ్రానైట్ చాలా కాలం మన్నికగా ఉంటుందన్నారు. ఎటువంటి వాతావరణాన్నైనా తట్టుకుంటుదన్నారు. భారత ఉపఖండంలో తక్కువ ఉష్ణోగ్రతల్లోనూ వేల సంవత్సరాల పాటు ఆ రాయి పదిలంగా ఉంటుందని వెంకటేశ్ తెలిపారు. అయితే భూమి ఏర్పడిన సమయంలో ఉద్భవించిన లావా చల్లబడిన తర్వాత ఇలా భారీ శిలలుగా మారుతాయని ఆయన అన్నారు. నల్ల గ్రానైట్ చాలా గట్టిగా ఉ ంటుందన్నారు.అయోధ్య రాముడి కోసం వాడిన కృష్ణశిలను కర్నాటకలోని మైసూరు జిల్లాలో ఉన్న జయపుర గ్రామం గ్రానైట్ గనుల నుంచి తీసుకున్నారు. ఈ ప్రాంతంలో హై క్వాలిటీ గ్రానైట్లు ఉంటాయి. విగ్రహం కోసం వాడిన గ్రానైట్ ప్రీ కాంబ్రియన్ యుగానికి చెందినట్లుగా భావిస్తున్నారు. దాదాపు 400 కోట్ల ఏళ్ల క్రితమే ఆ రాళ్లు ఏర్పడినట్లు శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. శాస్త్రవేత్తల ప్రకారం భూమి సుమారు 450 కోట్ల ఏళ్ల క్రితం ఏర్పడిన విషయం తెలిసిందే. అంటే అయోధ్య రాముడి విగ్రహం కోసం దాదాపు భూమి వయసులో సగం వయసు ఉన్న రాయిని ఎంపిక చేసుకున్నట్లు భావిస్తున్నారు.నల్ల గ్రానైట్ లో ఉన్న గుణాల వల్ల ఆ రాయిని ఎలాగైనా చెక్కవచ్చు అని డాక్టర్ వెంకటేశ్ తెలిపారు. రాయిలో సాంద్రత ఎక్కువగా అని, రంధ్రాలు పడే ఛాన్సు తక్కువ అని, ఇలాంటి గుణాల వల్ల ఆ రాయిలో క్రాక్స్ రావడం తక్కువే అని డాక్టర్ వెంకటేశ్ తెలిపారు. బ్లాక్ గ్రానైట్ నీటిని పీల్చదు అని, అది కార్బన్‌తో కూడా రియాక్ట్ కాదని ఆయన తెలిపారు.కొత్తగా నిర్మించిన అయోధ్య రామాలయం కోసం సంప్రదాయ ఆర్కిటెక్చరల్ డిజైన్లు, అత్యుత్తమ క్వాలిటీ శిలలను వాడామని, ఆధునిక శాస్త్రం, ఇంజినీరింగ్ విధానాల ద్వారా ఆ రాళ్లను మరింత మన్నికగా ఉండే రీతిలో ఆలయాన్ని తీర్చిదిద్దినట్లు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ చెప్పారు. దాదాపు వెయ్యేళ్లు చెక్కచెదరకుండా ఉండే రీతిలో ఆలయాన్ని నిర్మించినట్లు వెల్లడించారు.



# జగనన్న పాలనలోని వాలింటర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శం

**పల్లెపాడులో రెండో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి**

కోసిగి, జనవరి23 (విభారె న్యూస్) జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన వాలింటర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శం నిలిచిందని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అన్నారు మంగళవారం కోసిగి మండలం పల్లెపాడు గ్రామ సచివాలయం నందు యంపీడీఓ రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలో మండల ఇంచార్జ్ మురళీ మోహన్ రెడ్డి తో కలిసి రెండో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పాల్గొన్నారు సియం జగనన్న నవరత్నాల పథకాల అమలు తీరును ప్రతి గడపలో అడిగి తెలుసుకుంటూ,సచివాలయం ను సందర్శించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ,ప్రతి 60ఇళ్ళకు ఓ వాలింటరును నియమిస్తూ, వారి ద్వారానే సంక్షేమ పథకాలను అందించే తీరును అందరి నుంచి మన్ననలు పొందడం మన ప్రభుత్వంకు గర్వకారణమని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో తాహాశీల్దార్



రుద్రగౌడ్,యస్ఐ సతీష్ కుమార్,డాక్టర్ మనోజ్ కుమార్,ఏఈ నరసింహులు,ఏపీఓ జయరాం, యంపీపీ ఈరన్న,బెట్టనగౌడ్, ఐరనగల్లు శ్రీనివాసరెడ్డి,జగదీష్ స్వామి,షౌఖత్ అలీ,బసిరెడ్డి,బుళ్ళి నరసింహులు,మల్లికార్జున గౌడ్,దొడ్డి నర్సన్న,దుద్ది నాగేష్,నరసింహులు గౌడ్,కాల్వ లక్ష్మయ్య,సోఫీ, చింతకుంట ఈరన్న,ఐరనగల్లు రామంజి,మాన్వి వెంకటేష్, ఉరుకుందప్ప, లంకారెడ్డి,నర్సయ్య, తిమ్మారెడ్డి,కృష్ణరెడ్డి,లక్ష్మన్న,నరసింహులు,సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు,గృహ సారథులు, వాలింటర్లు పాల్గొన్నారు.

# రాహుల్ యాత్రను అడ్డుకున్న పోలీసులు..

## అస్సాంలో ఉద్రిక్తత



గువాహటి: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో న్యాయ యాత్ర'ను అస్సాం పోలీసులు అడ్డుకోవడంతో రాష్ట్ర రాజధాని గువాహటి ప్రాంతంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.500 మంది కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి రాహుల్ మంగళవారం ఉదయం గువాహటి సిటీలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. అయితే కాంగ్రెస్ ర్యాలీ గువాహటి రోడ్లపైకి రాకుండా అడ్డుకునేందుకు రాష్ట్ర పోలీసుల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రోడ్డుపై బారికేడ్లను ఏర్పాటు చేశారు. అయినా పోలీసులు ఏర్పా టు చేసిన బారికేడ్లను దాటుకొని కార్యకర్తలు దూసుకురావడంతో వారిని నిలువరించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఆ సమయంలో రాహుల్ గాంధీ అక్కడే ఉన్నారు.అంతకుముందు గువాహటి రోడ్లపై రాహుల్ యాత్రకు సీఎం హిమంత బిస్వా శర్మ ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. వర్కింగ్ డే రోజు కావడంతో కీలక నగరమైన రహదారులపై యాత్రను అనుమతించడం వల్ల ట్రాఫిక్ జామ్ అవుతుందని తెలిపింది. ఈ మార్గానికి బదులుగా ర్యాలీని దిగువ అస్సాం దిశగా జాతీయ రహదారి మార్గంలో చేపట్టాలని సూచించింది. నగరం చుట్టూ రింగ్ రోడ్డుపై ఉన్న 27వ నెంబరు జాతీయ రహదారిపై కాంగ్రెస్ కార్యకర్తలు వెళ్లాలని కోరింది.దీనిపై రాహుల్ ఘాటుగా స్పందించారు. గతంలో భజరంగ్ దళ్ ఇదే మార్గంలో నడిచిందని, అంతేగాక బీజేపీ చీఫ్ జేపీ నడ్డా కూడ ఇదే రూట్‌లోర్యాలీ చేపట్టారని గుర్తు చేశారు. అప్పుడు ఎలాంటి ఇబ్బందులు రాలేదా అని ప్రశ్నించారు. అయితే పోలీసులు ఏర్పాటుచేసిన బారికేడ్‌లను దాటుకొని వచ్చామన్న రాహుల్.. తాము చట్టాన్ని ఉల్లంఘించలేదని తెలిపారు. తామను బలహీనులుగా భావించవద్దని హెచ్చరించారు. ఇది కాంగ్రెస్ కార్యకర్తల శక్తికి నిదర్శనమన్నారు. గువాహటి సరిహద్దుల్లో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ కార్యకర్తల ప్రవర్తనపై అస్సాం సీఎం హిమంత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు.

# ప్రత్యేకహోదా కోసం ఏం చేశారో చెప్పండి



**బిజెపికి ఊడిగం చేస్తున్న వారు ఎలా పోరాడతారు**
**ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో అధికార పార్టీ విఫలం**
**శ్రీకాకుళం పర్యటనలో వైఎస్ షర్మిల విమర్శలు**

శ్రీకాకుళం,జనవరి 23 : ప్రత్యేక మోదా సాధిస్తామని అన్నవారు ఎక్కడ పోయారని పిసిసి చీఫ్ షర్మిల ప్రశ్నించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపిలు బిజెపికి ఊడిగం చేస్తున్నారని మండిపడ్డారు.ఏపీ ప్రజలు బీజెపికి చెందిన ఒక్క ఎమ్మెల్యేను గాని ఎంపీని గానీ గెలిపించారా అని అడిగారు. కానీ 23 మంది లోక్‌సభ సభ్యులు, రాజ్యసభ సభ్యులందరూ బీజేపీకి బానిసలు అయ్యారని ఘాటుగా స్పందించారు. ఏపీనీ ఈరోజు బీజేపీ ఏలుతోందన్నారు. ప్రత్యేక హోదా ఎందుకు ఇవ్వరని బీజేపీని జగన్ ఒక్కరోజైనా ప్రశ్నించింది లేదన్నారు. కేంద్రం మెడలు వంచైనా ప్రత్యేక హోదా తెస్తామన్నారు.. మరి ఇచ్చిన హామీ ఏమైంది.. దీనికి సమాధానం చెప్పాలని నిలదీశారు. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టి రాజకీయంగా దూకుడు పెంచారు. ఇచ్చాపురం నుంచి తన యాత్రను చేపడతానన్నారు. అందులో భాగంగా ఇచ్చాపురంలో ప్రజలతో మమేకమయ్యారు. కాంగ్రెస్ పార్టీ వైఎస్ఆర్ పై కేసు పెట్టిందని ఆరోపిస్తున్నారు. కానీ అది నిజం కాదు. వాస్తవం వేరే ఉందన్నారు. సోనియా గాంధీ, రాజశేఖర్ రెడ్డిని ఎంతగా గౌరవిస్తుందో ఆమెను కలిసినప్పుడు నాకు అర్థం అయిందన్నారు. రాజీవ్ గాంధీ చనిపోయాక ఆయన పేరు కూడా సీబీఐ లిస్టులో చేర్చారు అన్నారు. ఆ బాధ ఎలా ఉంటుందో నాకు తెలిసికూడా రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టగలనా అని తన చేతిలో చేయి పెట్టి కళ్ళల్లోకి చూసి చెప్పారన్నారు. ఇది తెలియక చేసిన పొరపాటు కావచ్చు, తెలిసి చేసింది అయితే కాదన్నారు. ఇది రాజశేఖర్ రెడ్డి రక్తం, రాజశేఖర్ రెడ్డి బిడ్డ చెబుతున్న మాట అని ప్రజలకు తెలియజేశారు. రాజశేఖర్ రెడ్డి ఏ రోజు బీజేపీ సిద్ధాంతాలతో ఏకీభవించలేదు. ఎందుకంటే బీజేపీ ఒక మతతత్వ పార్టీ అని ఆరోపించారు. ఈరోజు ఏపీలో జరుగుతున్న పరిస్థితులు గమనిస్తే చాలా బాధాకరంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఎమ్మెల్యేలందరూ బీజేపీకి ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. అంతే కాకుండా ఆ పార్టీకి బానిసలు అయిపోయారని స్పందించారు. ఏపీ ప్రజలను కూడా ఆ పార్టీకి బానిసలు చేయాలని చూస్తున్నట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్ మేలు కోరుకుంటున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. రాజశేఖర్ రెడ్డి గారి ఆఖరి కోరిక రాహుల్ గాంధీని ప్రధాని చేయడం అని పేర్కొన్నారు. మనసుపెట్టి ప్రజలంతా ఆలోచించండి.. రాజశేఖర్ రెడ్డి బిడ్డను ఆశీర్వదించండని కోరారు.

# సార్వత్రిక ఎన్నికలకు కాంగ్రెస్ సన్నద్ధం

**25న హైదరాబాద్‌తో బూత్ లెవల్ మీటింగ్**
**ముఖ్య అతిథిగా హాజరవుతున్న ఖర్గే**

హైదరాబాద్,జనవరి 23 : రానున్న సార్వత్రిక ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సన్నాహాలు మొదలుపెట్టింది. దీనిలో భాగంగా ఈనెల 25వ తేదీ నుంచి రాష్ట్రస్థాయిలో కార్యకర్తల సమావేశాలు ప్రారంభించనుంది. సంస్థాగతంగా కార్యకర్తలను ఉత్తేజపర్చేందుకు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్వయంగా ఆఫీస్ బేరర్ల మీటింగ్‌ల్లో పాల్గొననున్నారు. వీటిలో భాగంగా తొలి సమావేశం తెలంగాణలో జరగనుంది. ఇటీవలే ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఎల్‌బి స్టేడియంలో జరిగే బూత్‌లెవర్ మీటింగ్‌లో ఖర్గే పాల్గొంటారు. జనవరి 28వ తేదీన ఉత్తరాఖండ్, 29న ఒడిస్సా, ఫిబ్రవరి 3న ఢిల్లీ, 4న కేరళ, 10న హిమాచల్ ప్రదేశ్, 11న పంజాబ్, 13న తమిళనాడు, 15న ఝార్ఖండ్ సమావేశాలు నిర్వహించ నున్నారు. ఈ విషయాన్ని ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. బూత్ నుంచి రాష్ట్ర స్థాయి వరకు కేడర్‌తో ఖర్గే సమావేశమవుతారని తెలిపారు. వచ్చే ఎన్నికలకు వారిని సమాయత్తం చేస్తారన్నారు. ఇటీవల జనవరి 4వ తేదీన జరిగిన ఓ సమావేశంలో ఖర్గే మాట్లాడుతూ రేయింబవళ్లూ శ్రమించి 2024లో ప్రజలకు ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఇవ్వాలని పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. విభేదాలను పక్కన పెట్టాలని, మీడియాలో పార్టీ అంతర్గత విషయాలను ప్రస్తావించవద్దని ఆయన శ్రేణులకు సూచించారు.

# సంపాదకీయం

బుధవారం 24-01-2024

## పేదరికం తగ్గిందా...తగ్గలేదా

దేశంలో పేదరికం గణనీయంగా తగ్గిందని గత వారం నీతిఆయోగ్ తాజా నివేదికలో ప్రకటించింది. కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో గత తొమ్మిది సంవత్సరాల్లో ఏకంగా 24.82 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొంది. 2022-23తో ముగిసిన ఆర్థిక సంవత్సరం నాటికి దేశంలో పేదరికాన్ని తగ్గించామని నివేదికలో వివరించింది. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం దీన్ని వ్యతిరేకిస్తోంది. ఇది కేంద్ర ప్రభుత్వం కుట్ర అంటూ కాంగ్రెస్ పార్టీ మండిపడింది. కేంద్రంలోని మోడీ సర్కార్ సంక్షేమ పథకాల్లో కోత పెట్టడానికి, ఉచిత రేషన్ ఇవ్వకుండా తప్పించుకోవడానికి ఇలాంటి గిమ్మిక్కులు చేస్తోందని విమర్శలు గుప్పించింది. 2022-23 నాటికి గత తొమ్మిది సంవత్సరాల్లో అత్యధికంగా ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్‌లో పేదరికం విశేషంగా తగ్గిందని నీతీఆయోగ్ తాజాగా విడుదల చేసిననివేదికలో వివరించింది.దేశవ్యాప్తంగా పేదరికం 2013-14 నాటికి 29.17% ఉంటే 2022-23 నాటికి 11.28 శాతానికి దిగి వచ్చింది. 17.89 శాతానికి పేదరికం తగ్గింది. దీనిపై కాంగ్రెస్ అధికార ప్రతినిధి సోషల్ మీడియా డిపార్టుమెంట్ హెడ్ సుప్రియా శ్రీనాతే బిజెపి సర్కార్‌పై మండిపడ్డారు. ఈ లెక్కలన్నీ తప్పులతడక. ఇప్పటి వరకు మోడీ సర్కార్ ఆడుతున్న అబద్ధాల సరసన మరో అబద్ధం వచ్చిచేరిందని, ఇది లేటెస్ట్ జుమ్లా అని విమర్శించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల వరకు ఇలానే బిజెపి అబద్ధాలువల్లే వేస్తుందని ఆమె విమర్శించారు. నీతిఆయోగ్ కూడా వాస్తవాలు దాస్తోందన్నారు. పేదరికం తగ్గిందని చెబుతున్న నీతిఆయోగ్ ఏ ప్రాతిపదికన దీనిపై అధ్యయనం చేసి పేదరికం తగ్గిందన్న అంచనాకు వచ్చిందని ప్రశ్నించారు. నీతిఆయోగ్ నివేదికలో ఇటు ప్రపంచ బ్యాంకు లేదా ఐఎంఎఫ్ ఏ ప్రాతిపదికన లెక్కించిందో ఆ ప్రాతిపదికన తాము లెక్కించి ఈ అంచనాకు వచ్చామని చెప్పలేదని సుప్రియా గుర్తుచేశారు. థర్డ్ పార్టీ స్టోరీలను నీతిఆయోగ్ ముద్రించి నివేదికగా తయారు చేసిందని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది.నీతిఆయోగ్ పేదరికంపై సర్వే గురించి థర్డ్ పార్టీకి సర్వే చేయమని బాధ్యతలు అప్పగించింది. థర్డ్ పార్టీ ఇచ్చిన నివేదికను నీతిఆయోగ్ ముద్రించి విడుదల చేసింది. వాస్తవానికి చూస్తే ప్రభుత్వం చెప్పే లెక్కలు.. గ్రౌండ్ రియాల్టీ వేరుగా ఉంటుందని ఆమె అన్నారు. ఈ గణాంకాలను బిజెపి ఎన్నికల్లో తమకు అనుకూలంగా వాడుకోవడానికి మాత్రమే పనికి వస్తుందంటోంది కాంగ్రెస్. నీతిఆయోగ్ సర్వేలో దేశంలో నిరుద్యోగం లేనేలేదంటోంది. వాస్తవానికి చూస్తే దేశంలో నిరుద్యోగ సమస్య విపరీతంగా ఉంది. నిత్యావసర సరకుల ధరలు చుక్కలనంటాయి. దేశంలో ఆర్థిక అసమానతలుపెరిగాయి. వేతనాలు తక్కువగా ఉన్నాయి. పేదరికం విపరీతంగా పెరిగిపోయిందని కాంగ్రెస్ పార్టీ తన వాదన వినిపిస్తోంది. వాస్తవానికి చూస్తే ప్రభుత్వం పేదరికాన్ని నిర్మూలించామని చెప్పి పేదలకు అందాల్సిన సంక్షేమ ఫలాలు ఎగ్గొట్టడానికి చేస్తున్న ప్రయత్నమని కాంగ్రెస్ చెబుతోంది.నీతిఆయోగ్ నివేదిక ప్రకారం ప్రస్తుతం 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారు. కాబట్టి వారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలుఅందవు. ఎందుకంటే వారి ఆదాయం పెరిగింది. వారికి ఇక నుంచి సబ్సిడీలు అందవు. ఉచిత రేషన్ లభించదు. ఇప్పటి వరకు ప్రభుత్వం ఇస్తున్న ఉచితాల నుంచి వారు దూరంగా కావాల్సి వస్తుందని శ్రీనాతే అన్నారు. నీతిఆయోగ్ నివేదికను అడ్డుపెట్టుకొని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆయాచితంగా లబ్ధిపొందాలనే కుట్ర దీని వెనుక దాగి ఉందని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ మాత్రం దేశంలో పేదరికం తగ్గలేదని తమ వాదన వినిపిస్తోంది. దీనికి వారు చెబుతున్న కారణాల ఇలా ఉన్నాయి. ఒకవేళ దేశంలో ఏకంగా 25 కోట్లమంది పేదరికం నుంచి బయటపడ్డారని చెబుతున్న ప్రభుత్వం వాస్తవానికి చూస్తే దేశంలో వినియోగం ఎందుకు తగ్గిందని ప్రశ్నించారు. ఒకవేళ పేదరికం 11.7% తగ్గిందనుకుంటే ఇక దేశంలో పేదలు కేవలం 15 కోట్లు మంది మాత్రమే ఉన్నట్లు లెక్క. మోడీ సర్కార్ దేశంలోని 80కోట్ల మందికి ఉచిత రేషన్ ఎందుకు ఇస్తోందని ప్రశ్నిస్తోంది. ఇక నీతి ఆయోగ్ నివేదికను థర్డ్ పార్టీ ఎవ్వరు ఆమోదించడం లేదు. వాస్తవానికి ప్రపంచ బ్యాంకు లేదా ఐఎంఎఫ్‌లు పేదరికాన్ని కొలిచే ప్రమాణం ప్రకారం కొలవకుండా కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల ప్రాతిపదికన కొలిచి పేదరికం నిర్మూలించామని గొప్పలు చెబుతోందని కాంగ్రెస్ పార్టీ బిజెపిపై విమర్శలు గుప్పిస్తోంది. ఇక కాంగ్రెస్ పార్టీ వాదన విషయానికి వస్తే యుపిఎ ప్రభుత్వ హయాంలో 27 కోట్ల మందిని పేదరికం నుంచి బయటికి తెచ్చామని దీన్ని ప్రపంచబ్యాంకు కూడా ఆమోదించిందని గుర్తు చేసింది. అప్పుడు థర్డ్ పార్టీ గణాంకాలను ప్రపంచబ్యాంకు కూడా ఆమోదించిందని గుర్తు చేసింది. మోడీ ప్రభుత్వం మాత్రం ఈ గణాంకాలు చూపించి తమ డబ్బా తామే కొట్టుకుంటోందని ఎద్దేవా చేస్తోంది. నీతిఆయోగ్ నివేదిక ప్రకారం చూస్తే మోడీ ప్రభుత్వం అన్నీ రంగాల్లో ఘోరంగా విఫలమైందని సాక్ష్యాలతో సహా రుజువైందని చెబుతోంది.పది సంవత్సరాల నుంచి పేదరికం నిర్మూలన గురించి ఆలోచించకుండా అబద్ధాలు వల్లే వేసుకుంటూ పోతోందని కాంగ్రెస్ పార్టీ నరేంద్ర మోడీ సర్కార్‌పై ధ్వజమెత్తింది. నీతిఆయోగ్ పేదరికం నిర్మూలనకు సంబంధించి ప్రధానంగా మూడు అంశాలను పరిగణనలోకి తీసుకుంది. వాటిలో ఆరోగ్యం, విద్య, పోషకాహారం, దీంతో పాటు పిల్లలు, గర్భిణీల ఆరోగ్యం, ఎంత వరకు చదువుకుంది. స్కూల్ అటెండెన్స్, వంటగ్యాస్, శానిటేసన్, డ్రింకింగ్ వాటర్, ఎలక్ట్రిసిటి, స్థిరాస్తులు, బ్యాంకు ఖాతాలను పరిగణనలోకి తీసుకుంది. కాగా మల్టీడైమన్షల్ పావర్టీ ఇండెక్స్ (ఎంపిఐ)ని కొలిచేందుకు మొత్తం 12 అంశాలను నీతిఆయోగ్ పరిగణనలోకి తీసుకుంటే, గ్లోబల్ ఎంపిఐ విషయానికి వస్తే 10 అంశాలను మాత్రం పరిగణనలోకి తీసుకుంటుంది.

# మహిళా సాధికారతకు దన్నుగా నిలిచాం: సీఎం జగన్

(మొదటి పేజీ తరువాయి....)

మంచి జరిగిస్తూ వారికిచ్చిన సొమ్ము రూ.26.67 వేల కోట్లు. వైయస్సార్ ఆసరా ద్వారా 79 లక్షల మంది పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు రూ.25500 కోట్లు ఇవ్వడం జరిగింది. ఒక్క వైయస్సార్ చేయూత పథకం ద్వారా 45-60 సంవత్సరాల మధ్యలో ఉన్న అక్కచెల్లెమ్మలకు మంచి జరిగిస్తూ ఏకంగా 31.23 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంటూ వారు బాగుండాలని, చిరునవ్వులు చూడాలని అక్కచెల్లెమ్మలకు ఇచ్చింది రూ.14,129 కోట్లు. 31 లక్షల అక్కచెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడంతో పాటు 22లక్షల ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నది కూడా కేవలం మీ బిడ్డ ప్రభుత్వమే. ఈ కడుతున్న ఇళ్లు పూర్తయితే రూ.2.70 లక్షలతో ఇళ్లు కడుతున్నాం. ఒక్కో ఇంటి విలువ ప్రాంతాన్ని బట్టి రూ.5-20 లక్షల దాకా పలుకుతోంది. వాళ్లకు ఇస్తున్న ఆస్తి విలువ రూ.2-3 లక్షల కోట్లని ఇది గర్వం గా ఉందని తెలిపారు.గతంలో కూడా ఒక పాలన ఉండేది. అప్పుడు కూడా ఇదే రాష్ట్రం, ఇదే బడ్జెట్. మారిందల్లా కేవలం ముఖ్యమంత్రి మాత్రమే. మిగలినవన్నీ మామూలే.అప్పుల గ్రోత్ రేటు కూడా అప్పటికన్నా మీ బిడ్డ ప్రభుత్వంలో తక్కువే. మరి మీ బిడ్డ ప్రభుత్వంలో ప్రతి అక్కచెల్లెమ్మ ముఖాన చిరునవ్వు ఎలా కనిపిస్తోంది. గతంలో ఎందుకు ఈ మంచి జరగలేదనేది ఆలోచన చేయమని అడుగుతున్నా. కారణం ఒక్కటే.గతంలో దోచుకో, పంచుకో, తినుకో. ఈరోజు మీ బిడ్డ ప్రభుత్వంలో బటన్ నొక్కుతున్నాడు. నేరుగా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి డబ్బులు పోతున్నాయి. ఎవరూ లంచం అడగడం లేదు, వివక్ష చూడం లేదు. దేశం మొత్తం వినిపించాలి.. వచ్చే 14 రోజులపాటు ఫిబ్రవరి 5వ తేదీ దాకా పండుగ వాతావరణంలో నాలుగో విడత వైయస్సార్ ఆసరా కార్యక్రమం పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు రూ.6,400 కోట్లు ఇచ్చే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుంది. ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పాలు పంచుకుంటారని చెప్పారుచంద్రబాబు చేసిన మోసం గుర్తుంది కదా?2014 ఎన్నికల ముందు చంద్రబాబు పొదుపు సంఘాల రుణాలు మాఫీ చేస్తానని, కట్టొద్దని చెప్పాడు. ఆ మాటలు నమ్మి ఓట్లేస్తే ముఖ్యమంత్రి అయ్యాడు. అయిన తర్వాత మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేశాడు. కనపడకుండా చేశాడు. మాఫీ చేస్తానని చెప్పిన మాట గాలికొదిలేశాడు. అక్టోబర్ 2016 నుంచి అక్కచెల్లెమ్మలకు కడుతున్న సున్నా వడ్డీ పథకాన్ని రద్దు చేశాడు. అప్పట్లో 14,205 కోట్లు ఉన్న పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మల రుణాలు కాస్తా తడిసి మోపెడై వడ్డీలు,చక్రవడ్డీలు కట్టే పరిస్థితిలోకి పోయి 25500 కోట్లకు ఎగబాకాయి. చంద్రబాబు మాటతో ఏ రకంగా అక్కచెల్లెమ్మలు దెబ్బతిన్నారన్నదానికి ఇవే ఉదాహరణలు. ఏ గ్రేడ్, బీ గ్రేడ్ నుంచి సంఘాలు చంద్రబాబు హయాంలో 19 శాతానికి పడిపోయాయని ఆరోపించారు . కానీ, ఇవాళ.. ఈరోజు అవే సంఘాలు తలెత్తుకొని నిలబడుతున్నాయి. ఈరోజు ఏకంగా 91 శాతం అక్కచెల్లెమ్మలు ఏ గ్రేడ్, బీ గ్రేడ్‌లో సంఘాలు ఉన్నాయి.ఔట్ స్టాండింగ్ కింద 18 శాతం అక్కచెల్లెమ్మల రుణాలు ఎన్‌పీఏలుగా పడిపోయే కార్యక్రమం అప్పట్లో జరిగితే.. ఈరోజు పొదుపు సంఘాల్లో రుణాల రికవరీ 99.83 శాతంతో ఎన్‌పీఏలు కేవలం 0.17 శాతం మాత్రమే కనిపిస్తున్నాయి. అక్కచెల్లెమ్మల సాధికారత ఉద్యమానికి మనందరి ప్రభుత్వం ఎంతగా నిలబడగలిగిందని చెప్పడానికి ఇవన్నీ ఉదాహరణలే.భద్రత విషయంలోనూ.. దేశ చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా భద్రతపై ధ్యాస పెట్టిన ప్రభుత్వం మీ బిడ్డ ప్రభుత్వమే. ప్రతి గ్రామంలో ఒక సచివాలయం, ఒక మహిళా కానిస్టేబుల్ నియమితులయ్యారు. దిశ యాప్ తీసుకొచ్చాం. ప్రతి అక్కచెల్లెమ్మల ఫోన్లలో 1.46 కోట్ల మంది ఫోన్లలో దిశ యాప్ డౌన్‌లోడ్ అయ్యింది. ఎస్‌వోఎస్ బటన్ నొక్కితే చాలు, ఐదు సార్లు ఫోన్ షేక్ చేసినా చాలు.. పోలీస్ సోదరుడి దగ్గర నుంచి ఫోన్ వస్తుంది. 10 నిమిషాల్లోనే పోలీస్ సోదరుడు వచ్చి ఏమైందని అడిగే గొప్ప వ్యవస్థ పుట్టుకొచ్చింది కూడా మీ బిడ్డ పరిపాలనలోనే అని వన్స్ మోర్ సీఎం జగన్‌అని దీవించాలని ప్రసంగించారు.

# కర్నూలు డి సి సి నూతన కార్యవర్గ జాబితా విడుదల....



విభారె న్యూస్ జనవరి 23 కర్నూలు (జిల్లా ప్రతినిధి). కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గ జాబితా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబురావు విడుదల చేశారు.మంగళవారం ఉదయం 11 గంటలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాబురావు మాట్లాడుతూ అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మాజీ పిసిసి అధ్యక్షులు, సిడబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్ర రాజు,పిసిసి నూతన అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిలమ్మ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీని ప్రకటించడమైనదని ఈ కమిటీ నందు ఎనిమిది మంది ఉపాధ్యక్షులు, 9 మంది ప్రధాన కార్యదర్శులు, 11 మంది కార్యదర్శులు, 23 మంది సహాయ కార్యదర్శులు, ఒకరు అధికార ప్రతినిధి మొత్తం 52 మందితో జాబితా ప్రకటించడమైనదని బాబురావు తెలియజేశారు.అనంతరం రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్రకు బిజెపి ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు కలిగిస్తున్నందున బిజెపి కుటిల రాజకీయాలను మానుకోవాలని కోరుతూ బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీమతి వైఎస్ షర్మిలమ్మ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగినది. ఈ నిరసన కార్యక్రమం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి గాంధీ విగ్రహం వరకు ర్యాలీగా బయలుదేరి బిజెపి ప్రభుత్వానికి నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ స్థానిక కొండారెడ్డి బురుజు వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం ముందు నిరసన తెలియజేశారు.డిసిసి అధ్యక్షులు బాబురావు మాట్లాడుతూ మోడీ దాదాపు పది సంవత్సరాలలో కుల, మతాల మధ్య చిచ్చు పెట్టాడని బిజెపికి వత్తాసు పలుకుతున్న వైసిపి టిడిపి దరిద్రపు పార్టీలు మన రాష్ట్రంలో ఉండడం శోచనీయమని, కాంగ్రెస్ ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ ప్రజల కష్టసుఖాలను తెలుసుకునేందుకు చేస్తున్న భారత్ జోడో న్యాయ యాత్రను బిజెపి ప్రభుత్వం అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని స్వాతంత్ర సమరయోధుడు భారత మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ వారసుడు రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్రలో భాగంగా అస్సాం రాష్ట్రం నందలి హిందూ దేవాలయానికి వెళుతున్న రాహుల్ గాంధీ ని అడ్డుకోవడం దారుణమని బిజెపి మతచాందస వాదానికి నిదర్శనమని దేశంలో దళితులకు మైనార్టీలకు క్రైస్తవులకు రక్షణ లేకుండా పోతుందని దేశాన్ని నాశనం చేస్తున్నారని వచ్చే ఎన్నికల్లో బిజెపి పతనం ఖాయమని బాబురావు బిజెపి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప మాజీ డిసిసి అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు పిసిసి ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు జాన్ విల్సన్ ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పోతుల శేఖర్ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎస్ ప్రమీల సేవాదళ్ జిల్లా అధ్యక్షురాలు వెంకట సుజాత డిసిసి ఉపాధ్యక్షులు కే వెంకట్ రెడ్డి రియాజుద్దీన్ పిఎంఆర్ ప్రసాద్ ఏ వి నాయుడు డిసిసి ప్రధాన కార్యదర్శులు పోతుల శేఖర్,ఎం చంద్రశేఖర్ సత్యనారాయణ గుప్త ఎస్ నవీద్ సిటీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్ కార్యదర్శులు బి సుబ్రహ్మణ్యం శశిధర్ బోయ శీను మొదలగు వారు పాల్గొన్నారు.

# టిడిపిలో అగ్రకులాలకే ప్రాధాన్యత.....



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- జనవరి 23 టిడిపిలో ఓసి లకు ఒక న్యాయము బీసీలకు ఒక న్యాయము జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఏఈ నాగరాజు గౌడ్ మంగళవారం స్థానిక ముక్తేశ్వర ఆలయం లో బీసీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఆదోని నియోజకవర్గం నుండి కమ్మ కులానికి చెందిన మీనాక్షి నాయుడు రెండుసార్లు ఓడిపోయిన మూడవసారి తిరిగి ఆయనకే ఎమ్మెల్యే సీటు కేటాయించారు అదేవిధంగా ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండిబివి జయరాగేశ్వర రెడ్డి కులమునకు చెందినవాడు అక్కడ ఓడిపోయిన తిరిగిటికెట్టుజయనాగేశ్వర్‌రెడ్డి కి కేటాయించారు కమ్మ రెడ్డి కులాలకు చెందిన అభ్యర్థులు ఓడిపోయిన వారి టికెట్లు వారికి కేటాయిస్తున్నారు నంద్యాల పార్లమెంట్ స్థానంనుండి డోన్ నుండి కే ఈ కుటుంబము కె ఈ కృష్ణమూర్తి ఆరుసార్లుఎమ్మెల్యేగా గెలుపొందారు కేఈ ప్రభాకర్ కూడా డోన్ నుండి గెలుపొందారు రెండుసార్లుకేఈ ప్రతాప్ ఓడిపోతే ఆ టికెట్లు తిరిగి కుటుంబానికి కేటాయించాలి అలా కాకుండా రెడ్డి కుటుంబానికి టికెట్ కేటాయించారు తెలుగుదేశం పార్టీలో అగ్రకులాలకు న్యాయం జరుగుతుంది బీసీ కులాలకు అన్యాయం జరుగుతుంది కావున వెంటనే నంద్యాల జిల్లాలో డోన్ అసెంబ్లీ టికెట్ కేఈ కుటుంబానికి కూడా కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుంది అలా చేయకపోతే డోన్ లో జరిగిన అన్యాయము రాష్ట్రవ్యాప్తంగా కూడా తెలుగుదేశం పార్టీకి ప్రభావం చూపుతుందని నాగరాజు గౌడు పత్రికా విలేకరుల సమావేశంలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు మల్లికార్జున స్వామి నంద్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ వనం లక్ష్మీదేవి బీసీ సంక్షేమ సంఘం నాయకులు స్వామి పాల్గొన్నారు

# సీట్ల పంపకాలపై రాని క్లారిటీ

విజయవాడ, జనవరి 23, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఒకవైపు వైసీపీ అభ్యర్థులను ప్రకటించి ప్రచారాస్త్రాలు ఎక్కుపెడుతోంది. ఈ తరుణంలో టీడీపీ కూడా పార్లమెంట్ నియోజకవర్గాల్లో రా.. కదలిరా అంటూ బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం పై విమర్శలు సంధిస్తున్నారు. ఇదంతా బాగున్నప్పటికీ టీడీపీ ? జనసేన మధ్య సీట్ల పంపకాలపై క్లారిటీ రానే లేదు.. ఏ పార్టీకి ఏ సీటు వస్తుందనేదానిపై ఇంకా నిర్ణయం జరగలేదు. కానీ సీటు మాదే.. గెలుపు మాదే.. అంటున్నారు తిరుపతి జనసేన కార్యకర్తలు. ఇంతకీ వాళ్లకున్న నమ్మకమేంటి? సీటు తమకే వస్తుందన్న గ్యారంటీ ఏంటి? తిరుపతి నియోజకవర్గంలో రాజకీయాలు వేడెక్కాయి. మిత్రపక్షమైన టీడీపీకి సైతం అందని రీతిలో జనసేన వ్యూహాలు రచిస్తోంది. ఈ టికెట్ కోసం టీడీపీలో అరడజను మంది నేతలు పోటీ పడుతుంటే.. జనసేన కార్యకర్తలు మాత్రం తమకే సీటు వస్తుందనే ధీమాలో ఉన్నారు.గతంలో చిరంజీవి గెలిచిన చరిత్ర.. నియోజకవర్గంలో కాపు సామాజికవర్గం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో సీటు తమకే కేటాయించాల్సిందేనని జనసేన పట్టుబడుతోంది. తాజాగా భేటీ అయిన జనసేన కార్యకర్తలు.. తిరుపతి నుంచే తమ పార్టీ అధినేత పవన్ పోటీ చేయాలనే ప్రతిపాదన తీసుకొచ్చారు.

# స్థానికుల ఆత్మగౌరవ యాత్ర విజయవంతం చేయండి

## గోపవరం గోకుల కృష్ణారెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 23- నంద్యాల పట్టణంలో జరిగే స్థానికుల ఆత్మ గౌరవ యాత్రను విజయవంతం చేయాలని జెడ్.పి. టిసి గోపవరం గోకుల కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఇంద్రప్రస్థ హోటల్ లో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానికేతరులు పెడుతున్న ఇబ్బందులపై ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికుల ఆత్మగౌరవం పై ఇబ్బంది కల్గించడంతో వచ్చిన స్ఫూర్తి తో స్థానికుల ఆత్మ గౌరవ యాత్ర ను చేపట్టామని అన్నారు.రాజకీయంగా,పెద్ద కుటుంభం నుంచి వచ్చినా స్థానికేతరులు అందరి సమక్షంలో హేళన చేయడంతో బాధ,మనోవేదనకు గురయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు.వైసిపి ప్రభుత్వం ప్రజలకు ఎంతో చేసిందని అన్నారు.వైయస్ కుటుంభం పై వున్న ప్రేమ,అభిమానంతో స్థానికేతరులను బుజాలపై ఎత్తుకొని విజయానికి కృషి చేశానని అన్నారు.రాజకీయం చేయాలని ఉద్దేశం లేదు,స్థానికులకు విలువ వుండాలని చేస్తున్నానని పేర్కొన్నారు.స్థానికులు అందరి ముందు హేళన చేశారు,అధిష్టానం సర్దుకొని పోవాలని చెప్పడంతో ఇన్నాళ్లు ఓపికపట్టి ఉన్నానని అన్నారు.స్థానికులు రోజు,రోజు ఇబ్బందులు పడుతున్నారని దైర్యంగా ముందుకు రాకపోవడంతో ప్రజల్లో మనో బలాన్ని నింపడానికి ఆత్మ గౌరవ యాత్ర ను చేపట్టామని అన్నారు.ఆంజనేయస్వామి దేవాలయం నుంచి గాంధీ చౌక్,ఆత్మకూరు బస్టాండ్,శ్రీనివాస సెంటర్ ,సంజీవ నగర్ గేటు మీదుగా యాత్ర సాగుతుందని అన్నారు.రాబోయే రోజుల్లో ఒక ప్రణాళిక ప్రకారం అన్ని విషయాలు బయటపెడతానని అన్నారు.అధిష్టానం నా గురించి ఆలోచిస్తుందని,స్థానికులకు గౌరవం ఇస్తుందని ఆశిస్తున్నానని అన్నారు.

# కాంగ్రెస్ తోనే ప్రభుత్వ విద్యా రంగ అభివృద్ధి సాధ్యం.....



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- జనవరి 23 నంద్యాల జిల్లాలో నెలకొన్న విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియ నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు నాగ మధు యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.విజయవాడ కార్యాలయంలో బాధ్యతలకు సంభందించిన పత్రాలను వారికి అందజేశారు. నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులుగా తెలుగు విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా నిరంజన్,జిల్లా సహాయ కార్యదర్శిగా జి.ఓబులేసు గారిని నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలో ఉన్న వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రభుత్వ విద్యపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుంది అని అన్నారు.నాడు నేడు పనులు మందకొడిగా సాగుతున్నాయి అని అవి వైసీపీ నాయకులు పబ్లిసిటీ కోసమే పరిమితం అయ్యాయి తప్పా విద్యార్థులకు ఉపయోగ పడలేదు నాసి రకం పనులు చేసి ప్రజా ధనాన్ని దోచుకున్నారు అని మండి పడ్డారు. సంక్షేమ హాస్టళ్లను నాడు నేడు పథకం కింద చేర్చి అభివృద్ధి చేస్తాం అన్నారు కానీ ఒక్క అడుగు కూడా పడలేదు అని వాపోయారు. విద్యను పూర్తి చేసుకొని బయటకు వచ్చినటువంటి విద్యార్థులకు ఉద్యోగాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, గత 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న ప్రభుత్వాలు విద్యార్థుల పట్ల ,యువకుల పట్ల ఏ మాత్రం బాధ్యత లేకుండా ఉద్యోగ నోటిఫికేషన్ లను విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ కేవలం విద్యార్థి యువకుల ఓట్లతో గద్దెనెక్కి నప్పటికి వారిని మోసం చేస్తూ ఉన్న ప్రభుత్వాలకు రాబోయే రోజుల్లో బుద్ధి చెప్తారని , ప్రభుత్వాలను కూల్చే దిశగా పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు..

# ఊహించని ట్విస్టులు...

విజయవాడ, జనవరి 23, వైసీపీ నేతలకు లిస్టుల టెన్షన్ పట్టుకుంది. ఇప్పటికే నాలుగు జాబితాలు వచ్చేశాయి. నాలుగోదే ఫైనల్ లిస్టా? లేదంటే ఇంకెన్ని వస్తాయి? ఒకవేళ వస్తే తమ పేరు ఉంటుందా? ఊడుతుందా? ఇలా వైసీపీ ప్రజా ప్రతినిధులకు జాబితా గుబులు పట్టుకుంది. ఏ లిస్ట్ ఏ సీట్లకు ఎసరు పెడుతుందో తెలియడం లేదు.ఏపీలో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు వైసీపీ అధిష్టానం తీవ్ర కసరత్తు చేస్తోంది. ఎక్కడైతే ప్రక్షాళన అవసరమో అక్కడ నిర్మొహటంగా చేసుకుంటూ వెళ్తోంది. ఇప్పటికే నాలుగు లిస్టులు ప్రకటించిన పార్టీ హైకమాండ్. ఇదే ఫైనల్ లిస్ట్ అని అంతా భావించారు. కానీ, 5వ జాబితాపై ఫోకస్ పెట్టారు వైసీపీ పెద్దలు.వైసీపీ హైకమాండ్ లిస్టుల మీద లిస్టులు రిలీజ్ చేస్తుంటే.. కొందరు ఎమ్మెల్యేలు ఎక్కడ తమ సీటుకు ఎసరు వస్తుందోనని టెన్షన్ పడుతున్నారు. ఇప్పటివరకు 68 చోట్ల మార్పులు చేర్పులు చేపట్టారు. 58 స్థానాల్లో అసెంబ్లీ ఇంఛార్జ్ లను, 10 స్థానాల్లో పార్లమెంట్ ఇంఛార్జ్ లను ప్రకటించారు.ముందుగా ఊహించిన సీట్లే కాదు అసలు ఊహించని సెగ్మెంట్లలో కూడా మార్పులు జరిగిపోతున్నాయి. పార్లమెంటు, అసెంబ్లీ అన్న తేడా లేదు.. అవసరం అనుకున్న ప్రతీ చోట ఇంఛార్జిలు తారుమారు అవుతున్నారు. నా సీటుకి డోకా లేదు అనుకున్న వారికి కూడా తాడేపల్లి ఆఫీసు నుంచి పిలుపు వస్తోంది. పిలుపు వచ్చిందంటే చాలు మార్పు లేదంటే నో టికెట్. ఈ రెండే ఆప్షన్లు వినిపిస్తున్నాయి.ఇలా ఇప్పటికే 28మందికి టికెట్ ఇవ్వలేము అని తేల్చేశారు. మరికొందరిని మాత్రం వేరే సెగ్మెంట్ కు మార్చేశారు. మొదటి రెండు లిస్టుల్లో అనుకున్న చోట్ల మార్పులు జరిగాయి. ఇక మూడు, నాల్గొవ జాబితాలో ఊహించని ట్విస్టులు చోటు చేసుకున్నాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో పెడన లేదా మైలవరం వస్తుంది అనుకున్న జోగి రమేశ్ కు పెనమలూరు టికెట్ ఇచ్చి షాక్ ఇచ్చారు.ప్రస్తుతం ఏపీ డిప్యూటీ సీఎంగా ఉన్న నారాయణ స్వామికి ఎవ్వరూ ఊహించని విధంగా చిత్తూరు ఎంపీ టికెట్ కట్టబెట్టారు. చిత్తూరు ఎంపీగా ఉన్న ఎన్ రెడ్డప్పకు గంగాధర నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గం బాధ్యతలు అప్పజెప్పారు. ప్రస్తుతం హోం మినిస్టర్ గా ఉన్న వనితకు కూడా ట్రాన్సఫర్ తప్పలేదు. వనితను కొవ్వూరు నుంచి గోపాలపురానికి మార్చేశారు.ఇన్నాళ్లు ధీమాగా ఉన్న వైసీపీ నేతలు ఈ మార్పులు చేర్పులు చూసి కంగుతింటున్నారు. 5వ లిస్టులో మారినా మారొచ్చనే టెన్షన్ పడుతున్నారు. తమ ఫోన్ కు ఏ కాల్ వచ్చినా తాడేపల్లి ఆఫీసు నుంచి కావొచ్చని ఆందోళన చెందుతున్నారు కొందరు నేతలు. మరి మున్ముందు వైసీపీ హైకమాండ్ ఇంకెన్ని ట్విస్టులు ఇస్తుందో చూడాలి.

# రాజు వర్సెస్ రాజు

ఏలూరు, జనవరి 23, అది టీడీపీకి కంచుకోట నియోజకవర్గం. అలాంటి చోట ఇప్పుడు సీటు నీకా నాకా అంటూ వర్గపోరు సాగుతోంది. ఓవైపు సిట్టింగ్ ఎమ్మెల్యే.. మరోవైపు మాజీ ఎమ్మెల్యే టికెట్ నాదే అంటే నాదే అంటూ పోటీపడుతున్నారు. సీటు తమకే వస్తుందన్న ధీమాతో ఎవరికి వారు ప్రచారం సైతం ప్రారంభించారు. దీంతో ఎవరి వైపు ఉండాలో తెలియక కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. ఇద్దరు నేతల మధ్య ఈ కోల్డ్ వార్‌ను అధిష్టానం ఎలా పరిష్కరిస్తుందనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. ఇంతకీ ఆ సెగ్మెంట్ ఏది ? అక్కడ పోటీపడుతున్నా నాయకులెవరు ? తెలుసుకుందాం రండి.ఇది పశ్చిమగోదావరి జిల్లాలోని ఉండి నియోజకవర్గం. 2019 వైసీపీ హవాలోనూ ఈ జిల్లాలో గెలిచిన రెండు నియోజకవర్గాల్లో ఇది ఒకటి. గత ఎన్నికల్లో టీడీపీ నుంచి మంతెన రామరాజు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే ఇదే నియోజకవర్గం నుంచి గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన శివరామరాజు పార్టీ బలోపేతానికి తనదైన శైలిలో కృషి చేశారు. ఆయనకున్న ఫాలోయింగ్‌ను చూసిన పార్టీ అధిష్టానం.. 2019లో నరసాపురం పార్లమెంట్ అభ్యర్థిగా రంగంలోకి దింపింది. అయితే.. ఆ ఎన్నికల్లో శివరామరాజు ఓటమి పాలయ్యారు. అప్పుడు శివరామరాజు సూచనతోనే మంతెన రామరాజుకు ఉండి టికెట్ కేటాయించింది టీడీపీ అధిష్టానం. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న ఆయన.. నియోజకవర్గంలో తనకంటూ ప్రత్యేక క్యాడర్‌ను తయారు చేసుకున్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సిట్టింగ్ ఎమ్మెల్యే.. మరోసారి ఉండి నుంచే పోటీచేసే ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. తనకు బెర్త్ కన్ఫార్మ్ అయ్యిందని.. పోటీచేసేది తానేని ప్రకటించి ప్రచారం సైతం ప్రారంభించారుఇటీవలి కాలంలో ఇరువురు నేతల మధ్య అంతర్గతంగా పోరు మొదలైంది. ఉండి నుంచి మరోసారి పోటీ చేసేందుకు మాజీ ఎమ్మెల్యే శివరామరాజు తన ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే? ఉండిలో శివరామరాజు ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్నే సిట్టింగ్ ఎమ్మెల్యే వాడుతూ వస్తున్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో తన పార్టీ కార్యాలయాన్ని ఖాళీ చేయాలని సూచించడంతో.. ఎమ్మెల్యే మరోచోట టీడీపీ ఆఫీస్‌ను ఓపెన్ చేశారు. దీంతో ఏ కార్యాలయానికి వెళ్లాలో దిక్కుతోచని స్థితిలో పడ్డారు స్థానిక కార్యకర్తలు.మూడేళ్లుగా రాజకీయాలకు దూరంగా ఉన్న మాజీ ఎమ్మెల్యే శివరామరాజు.. ఇటీవలి కాలంలో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. తరచూ నియోజకవర్గంలో పర్యటిస్తూ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. గత ఎన్నికల్లో పార్లమెంట్‌కు పోటీ చేసినంత మాత్రాన తను సిట్టింగ్ కాకుండా పోనని.. ఉండి ప్రజల ఆశీర్వాదంతో ఈసారి ఎన్నికల్లో పోటీ చేసేది తానేనని శివరామరాజు చెబుతున్నారు. మరోవైపు.. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న రామరాజు కూడా.. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవసరమైన ప్రణాళిక రచించుకుంటున్నారు. కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తూ.. అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న తనను కాదని.. ఇప్పటికే ఒకసారి ఛాన్స్ ఇచ్చిన వారికి అవకాశమెలా ఇస్తారని మంతెన రామరాజు అంటున్నారు.మొత్తంగా ఉండి టీడీపీ రాజకీయం శివరామరాజు వర్సెస్ రామరాజు అన్న చందంగా మారడంతో వర్గపోరు తారస్థాయికి చేరింది. టీడీపీకి కంచుకోటగా ఉన్న ఉండి నియోజకవర్గంలో కేడర్ విడిపోవడం వల్ల వచ్చే ఎన్నికల్లో పార్టీ పరిస్థితి ఏంటని కార్యకర్తలు, అభిమానులు తలలు పట్టుకుంటున్నారు.

# యువతకు మార్గదర్శి నారా లోకేష్

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 23- రాష్ట్రంలోని యువతకు ఉపాధి కల్పనలో సంక్షేమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మార్గదర్శి గా ఉన్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ అన్నారు. మంగళవారం నంద్యాలలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవిఆర్ ప్రసాద్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో యువతకు తీరని అన్యాయం జరిగిందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల సంక్షేమానికి జాతీయ ప్రధాన కార్యదర్శిగా నారా లోకేష్ ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుని అమలు చేయడం పార్టీ అభివృద్ధికి ఎంత దోహదం. చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు వాకా శివశంకర్ యాదవ్, నాయకులు అజ్మీర్, తిమ్మయ్య, లయన్స్ క్లబ్ సేవ ప్రగతి ప్రతినిధి పెసల శ్రీకాంత్ పోలవరం టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంగాధర నెల్లూరులో వైసీపీ సీటు పంచాయితీ



నెల్లూరు, జనవరి 23, చిత్తూరు జిల్లాలోని గంగాధర నెల్లూరులో వైసీపీ సీటు పంచాయితీ రచ్చకెక్కింది. ఉమ్మడి జిల్లాలో ఆరు సెగ్మెంట్లతోపాటు తిరుపతి ఎంపీ స్థానంలో అభ్యర్థులను మార్చేసింది అధిష్టానం. మిగిలిన గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో పరిస్థితి అయోమయంగా మారింది. ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామికి టికెట్ కేటాయింపు విషయంలో పార్టీ రెండు వర్గాలుగా విడిపోయింది. ఆయనకే టికెట్ ఇవ్వాలని కొందరు.. వద్దని మరికొందరు ఏకంగా బల ప్రదర్శనకు దిగడంతో పరిస్థితి గందరగోళంగా మారింది.చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో రాజకీయం రసకందాయంలో పడింది. డిప్యూటీ సీఎంగా ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యే నారాయణస్వామి.. ఈసారి తన కూతురు కృపాలక్ష్మికి టికెట్ ఇప్పించాలని చేసిన ప్రయత్నాలు ఇప్పటి వరకు ఫలించలేదు. దీంతో మరోసారి పోటీచేసి.. హ్యాట్రిక్ కొట్టాలని నారాయణస్వామి భావిస్తున్నారు. అయితే.. ఆయనకు టికెట్ ఇవ్వొద్దని మరో వర్గం ఆందోళనకు దిగడంతో అయోమయం పరిస్థితి నెలకొంది.గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో కొంతకాలంగా డిప్యూటీ సీఎం నారాయణస్వామి వర్సెస్ ప్రభుత్వ సలహాదారు జ్ఞానేందర్‌రెడ్డిగా సాగుతోంది. అధికార పార్టీ విడుదల చేయనున్న నాలుగో లిస్టులో ఈ సెగ్మెంట్ సీటు దక్కేదెవరికో తెలియనుంది. ఈలోగానే పార్టీలోని రెండు వర్గాలు బల ప్రదర్శనలకు దిగడం ప్రారంభించాయి. ఇటీవలే సమావేశమైన జ్ఞానేందర్‌రెడ్డి వర్గం.. నారాయణస్వామికి టికెట్ కేటాయించొద్దని డిమాండ్ చేశాయి.ఇటీవలే జ్ఞానేందర్‌రెడ్డి అనుచరులు, 6 మండలాలకు చెందిన కార్యకర్తలు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణస్వామికి టికెట్ కేటాయించొద్దని తీర్మానం చేశారు. అంతేకాదు, నారాయణస్వామి వద్దు.. జగనన్నే ముద్దు అన్న నినాదాలు చేస్తూ.. ప్లకార్డులు ప్రదర్శించారు. నారాయణ స్వామికి టికెట్ ఇస్తే పనిచేయబోమని.. వేరే ఎవరికి టికెట్ ఇచ్చినా భారీ మెజార్టీతో గెలిపిస్తామని తేల్చిచెప్పారు వారంతా.వెంటనే రంగంలోకి దిగిన డిప్యూటీ సీఎం నారాయణస్వామి వర్గం ఆయనకు మద్దతుగా సమావేశం నిర్వహించింది. 6 మండలాలకు చెందిన నాయకులంతా.. నారాయణ స్వామే ముద్దు.. ఇతరులు వద్దంటూ ప్లకార్డులతో బల ప్రదర్శన చేపట్టారు. వచ్చే జాబితాలో నారాయణస్వామికి టికెట్ ఖరారు కాకపోతే సీఎం జగన్‌ను కలుస్తామని ప్రకటించారు వారంతా. భూకబ్జాలకు పాల్పడుతున్న జ్ఞానేందర్‌రెడ్డి కుటుంబాన్ని ప్రశ్నించినందుకే నారాయణస్వామికి టికెట్ ఇవ్వొద్దంటున్నారని మండిపడుతున్నారు ఆయన వర్గం నేతలు.ఇలా గంగాధర నెల్లూరులో తారస్థాయికి చేరింది వైసీపీ టికెట్ పంచాయితీ. ఎవరికి వారుగా ఒకరిపై ఒకరు పైచేయి సాధించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తంగా మరో జాబితా విడుదలైతే గానీ నారాయణస్వామి భవితవ్యం తేలే అవకాశం లేదు.

# ఫిరోజ్ ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 23-రాబోవు సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ 41వ జన్మదిన వేడుకలను మంగళవారం తమ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాదయాత్ర చేసి అన్ని వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకుని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ ప్రభుత్వాన్ని అధికారం లోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్న నారా లోకేష్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలోటీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుంటూరులో గరం...గరం

గుంటూరు, జనవరి 23, గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అధికార వైసీపీ పార్టీ ప్రచారంలో దూసుకుపోతోంది. ప్రతిపక్ష పార్టీ మాత్రం ఇంకా అభ్యర్థులను ఖరారు చేసే పనిలో ఉంది. అధికార పార్టీ మైనార్టీ అభ్యర్థి నూరి ఫాతిమా ప్రచారంలో ముందున్నారు. కాగా, ప్రధాన ప్రతిపక్షం టీడీపీ టికెట్ ఎవరికి? అన్నది మాత్రం ఇంతవరకు తేలలేదు.గుంటూరు జిల్లాలోని ప్రతిష్టాత్మక నియోజకవర్గాలలో గుంటూరు తూర్పు ఒకటి. ఎప్పటి నుంచో ఇక్కడ ముస్లిం మైనార్టీలు పోటీ పడుతున్నారు. గత రెండు ఎన్నికల్లోనూ వైసీపీ అభ్యర్థి ముస్తఫా గెలిచారు. ఈసారి ఆయన తప్పుకుని తన కూతురు నూరి ఫాతిమాకు టికెట్ ఇప్పించుకున్నారు. దీంతో పార్టీలోని అసమ్మతి వర్గం కూడా వెనుకడుగు వేసింది. దీంతో ఫాతిమా ఉత్సాహంగా ముందుకు సాగుతున్నారు. అందరినీ కలుపుకుని ప్రచారానికి నడుంకట్టారు. ఇది ఇలా ఉంటే.. ఫాతిమాపై ఎవరిని పోటీకి దింపాలి అనేదానిపై ప్రతిపక్ష టీడీపీలో ఇంకా స్పష్టత రాలేదు.1994, 1999 ఎన్నికల్లో ఇక్కడి నుంచి టీడీపీ విజయం సాధించింది. టీడీపీ సీనియర్ నేత లాల్ జాన్ భాషా తమ్ముడు జియావుద్దీన్ ఇక్కడి నుంచి గెలుపొందారు. ఆ తర్వాత 2004 నుంచి గెలుపు కోసం టీడీపీ తంటాలు పడుతున్నా ఫలితం దక్కడం లేదు. 2004లో నంబూరి సుబానీ, 2009లో మస్తాన్ వలీ కాంగ్రెస్ అభ్యర్థులుగా గెలుపొందారు. 2014, 2019 ఎన్నికల్లో ముస్తఫా విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో అప్పటివరకు వైసీపీలో ఉన్న నసీర్ అహ్మద్ ను టీడీపీలో చేర్చుకుని బరిలోకి దింపినా ఫలితం లేకపోయింది. వచ్చే ఎన్నికల్లో ఆయనకు తిరిగి టికెట్ దక్కటం కష్టమే అని టీడీపీ వాళ్లే వ్యాఖ్యానిస్తున్నారు. ఈ క్రమంలో ముస్లిమేతర అభ్యర్థిని బరిలోకి దించుతారనే ప్రచారం జరుగుతోంది.టీడీపీ తరపున తనకు అవకాశం ఇవ్వాలని ఇప్పటికే గుంటూరు అర్బన్ అధ్యక్షుడు దేగల ప్రభాకర్ చంద్రబాబును అడిగారు. ఆయన సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో ఉన్నారు. పార్టీలో పలు పదవులను నిర్వహించారు. కాపు సామాజికవర్గానికి చెందిన ఆయనకు మంచి అనుచరగుణం ఉంది. ఫార్మా రంగంతో పాటు ఆయనకు ఆసుపత్రులు కూడా ఉన్నాయి. 2014లోనూ టీడీపీ వైశ్య సామాజికవర్గానికి చెందిన మద్దాలి గిరిని బరిలోకి దింపింది. గట్టి పోటీ ఇచ్చిన గిరి కొద్ది ఓట్ల తేడాతో ముస్తఫా చేతిలో ఓడిపోయారు. వచ్చే ఎన్నికల్లో జనసేనతో పొత్తు ఉండటంతో పాటు ప్రభుత్వంపై వ్యతిరేక ఓటు కలిసి వస్తుందన్న ఆశతో టీడీపీ ఉంది. దీంతో ముస్లిమేతర అభ్యర్థి అయినా గుంటూరు తూర్పు నుంచి గెలుపొందుతారన్న ఆలోచనలో టీడీపీ శ్రేణులు ఉన్నాయి.

# నెగిటివ్ పైనే ఆశలు

విజయవాడ, జనవరి 23 ఈసారి ఏపీ ఎన్నికలు హోరాహోరీగా సాగనున్నాయి. అధికార వైసిపి దూకుడు మీద ఉంది. తెలంగాణలో కెసిఆర్ కు ఎదురైన పరాభవాన్ని.. గుణపాఠంగా తీసుకుని జగన్ వ్యూహాలు రూపొందిస్తున్నారు. పెద్ద ఎత్తున అభ్యర్థులను మార్చుతున్నారు. ఇప్పటికే నాలుగు జాబితాలను ప్రకటించి 60 మందిని మార్పు చేశారు. మరో 20 మంది వరకు మార్చుతారని ప్రచారం జరుగుతోంది . కేవలం తెలంగాణలో సిట్టింగులపై వ్యతిరేకతతోనే కెసిఆర్ ఓడిపోయారని గ్రహించి జగన్ ఈ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. మరోవైపు టిడిపి అధినేత చంద్రబాబు సైతం తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఫార్ములాను అనుసరిస్తున్నారు. ఎన్నికలకు ఆరు నెలల ముందే రేవంత్ రెడ్డి కేసిఆర్ సర్కార్ వైఫల్యాలను ఎండగట్టారు. కేవలం కెసిఆర్ సర్కార్ పై వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. అవినీతిని సైతం ప్రస్తావించారు. వీటికి సంబంధించి వీడియోలను విడుదల చేశారు. అవి ప్రజల్లోకి బలంగా వెళ్లాయి. ఇప్పుడు అదే పని చంద్రబాబు చేయాలని భావిస్తున్నారు. జగన్ సర్కార్ పై నెగిటివ్ వచ్చేలా వీడియోలను రూపొందించి విడుదల చేసేందుకు టిడిపి కసరత్తు చేస్తోంది. పూర్తిగా డిజిటల్ ప్రచారానికి మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఒకవైపు అనుకూల మీడియా ద్వారా జగన్ సర్కార్ పై వ్యతిరేకతను పెంచేలా చంద్రబాబు పావులు కదుపుతున్నారు. అదే సమయంలో సందేశాత్మక వీడియోలతో ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తున్నారు.చంద్రబాబు పాజిటివ్ పబ్లిసిటీ కంటే.. వైసిపి పై నెగిటివ్ పబ్లిసిటీ పెంచాలని నిర్ణయించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి తరచూ కారుకు పంచర్ అయిందని.. వారు రిపేరుకు వచ్చిందని, ఎక్కడికి వెళ్లినా కేసీఆర్ కు ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతుందని అనేక వీడియోలను చేసి పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. అవి ప్రజల్లోకి బలంగా వెళ్లాయి. ఈ ప్రయత్నంతోనే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. ఈ విషయాన్ని గుర్తించిన చంద్రబాబు వైసీపీకి సంబంధించి నెగిటివ్ వీడియోలను రూపొందించి సోషల్ మీడియాలో వైరల్ చేయాలని నిర్ణయించారు. పూర్తిగా ఈ ఐదేళ్లలో వైసిపి పాలన వైఫల్యాలను ప్రజల ముందు ఆవిష్కరించాలని డిసైడ్ కావడం గమనార్హం. అయితే చంద్రబాబు ప్రయత్నాలు ఎంతవరకు ఫలిస్తాయో చూడాలి.

# నిరాకరించడానికి తిట్లే కొలమానమా

విజయవాడ, జనవరి 23 రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థులను మార్చుతూ జగన్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇప్పటికే నాలుగు జాబితాలను ప్రకటించారు. దాదాపు 60 మంది వరకు సిట్టింగ్ లను మార్చారు. కొందరికి స్థానచలనం కల్పించారు. మరి కొందరిని ఏకంగా పక్కన పడేశారు. అయితే కొంతమంది విషయంలో మరి ఏకపక్షంగా వ్యవహరించారు. వారి గ్రాఫ్ బాగున్నా రకరకాల కారణాలు చూపి ఉద్వాసన పలకడం విశేషం. టికెట్ దక్కని చాలా మంది నేతలు ఒకే తరహా ఆరోపణలు చేస్తున్నారు.మొన్న ఆ మధ్యన ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి విషయంలో జగన్ చేసిన కామెంట్స్ అంటూ ఒక రకమైన ప్రచారం జరుగుతోంది. టికెట్ కావాలంటే రూ.180 కోట్లు డిమాండ్ చేశారని టాక్ నడిచింది. పైగా ఐదు సంవత్సరాల పాటు చంద్రబాబు, పవన్, లోకేష్ లను ఆశించిన స్థాయిలో తిట్టలేదని.. దూకుడు కనబరచలేదని జగన్ ముఖం మీద చెప్పినట్లు వార్తలు వచ్చాయి.

# జయహో బీసీ బహిరంగ సభను విజయవంతం చేయండి

## మాజీ మంత్రి, నంద్యాల టిడిపి ఇంచార్జ్ ఫరూక్

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 23–తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నంద్యాల పట్టణం, మండలాలకు సంబంధించి "జయహో బీసీ" కార్యక్రమాన్ని 25న సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ సభను పెద్ద ఎత్తున బీసీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్ఎండి ఫరూక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫరూక్ క్లస్టర్, యూనిట్, బూత్ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఫిరోజ్ మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో బీసీలు అణచివేతకు గురైనారని, ప్రజల సమస్యల కోసం పోరాడుతున్న బీసీ నేతలపై వేల కొద్దీ అక్రమ కేసులు బనాయించి,ముప్పుతిప్పలు పెట్టారని, అణచివేతకు గురైన బీసీలకు అండగా తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. నాడు అన్న ఎన్టీఆర్, నారా చంద్రబాబు బీసీలకు రాజ్యాధికారం ఇస్తే.. జగన్ బీసీలను బానిసలుగా చేశారు.



బీసీల కోసం తెచ్చిన అనేక సంక్షేమ పథకాలు రద్దు చేసి, బీసీలకు ద్రోహం చేసిన వ్యక్తిగా జగన్ చరిత్రలో నిలిచాడు. వైసీపీ పెత్తందారీ వ్యవస్థ నుండి మన బీసీలను కాపాడుకోవాలంటే, చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరముందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే, బీసీలకు సంక్షేమంతో పాటు బీసీ రక్షణ చట్టాన్ని తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవి ఆర్ ప్రసాద్, డాక్టర్ బాబాను,బీసీ నాయకులు గోవింద్ నాయుడు, బోయ రామకృష్ణ, ఉప్పరి సురేష్, విజయ గౌరీ, జిల్లెల్ల శ్రీరాములు,కౌన్సిలర్ జైనాబ్ బీ, మిద్దె హుస్సేన్, జనసేన నాయకులు విశ్వ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ గాడ్స్ పై దాడి

## తీవ్రంగా ఖండించిన సీఐటీయూ

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 23–నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ పై దాడి చేసి హత్యాయత్నానికి ప్రయత్నించిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వి.బాల వెంకట్ డిమాండ్ చేశారు. మంగళవారం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డ్స్ పై దాడికి నిరసనగా ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించారు. సెక్యూరిటీ గార్డులు చేపట్టిన ధర్నాకు సిఐటియు సంఘీభావం తెలిపింది. కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు జిల్లా కార్యదర్శి వి. బాలవెంకట్ మాట్లాడుతూ పేషెంట్లను చూడటానికి అని వచ్చి తాగిన మైకంలో విధుల్లో ఉన్న సెక్యూరిటీ గార్డు పైన విచక్షణారహితంగా దాడులు చేసిన దుండగులను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలన్నారు. మంగళవారం మధ్యాహ్నం ఒకటిన్నర గంటల సమయంలో నంద్యాల జిల్లా ఆసుపత్రి ఆవరణంలో బండి ఆత్మకూరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు తాగి 30 మంది ఆసుపత్రిలోకి పేషెంట్లు పరామర్శించడానికి వచ్చారని గేటు వద్ద విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డు సాయి బండ్లను పార్కింగ్ లో పెట్టండి అని చెప్పడంతో వాళ్లు తాగిన మైకంలో సాయిపైన విచక్షణ రహితంగా దాడి చేశారన్నారు. అక్కడే డ్యూటీలో ఉన్నటువంటి సెక్యూరిటీ గార్డ్స్ క్రిష్టఫర్ కోటి పెద్దన్న మహిళా సెక్యూరిటీ గాడ్స్ పైన విచక్షణంగా దాడి చేశారాన్నారు.దాడిలో సెక్యూరిటీ గార్డ్ సాయికి కంటి దగ్గర




తాళం చెవులతో పొడవడం వల్ల దాదాపు పది కుట్లు పడ్డాయన్నారు.ఇంకొకరికి నడుముల దగ్గర ప్యాక్చర్ అయిందని తెలిపారు. మొత్తం నలుగురికి పూర్తిగా దెబ్బలు తలిగి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. అన్యాయంగా అక్రమంగా దుర్మార్గంగా అకారణంగా దాడి చేసిన నారాయణపురం కు చెందిన ఏసేపు వారి బంధువులను పోలీసులు విచారించి వారిపై కఠినమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా దాడి చేసిన దుండగులను శిక్షించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ సిఐటియు నాయకులు చెన్నయ్య లక్ష్మి, కోటి, వినోద్, నరేష్ సుమలత లతోపాటు ప్రభుత్వ ఆసుపత్రులో పనిచేస్తున్న సెక్యూరిటీ శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వైఎస్సార్ ఆసరా క్రింద 2,53,077 మహిళలకు రూ.167.41 కోట్ల జమ

## ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 23–జిల్లాలోని వైఎస్సార్ ఆసరా 4వ విడత పథకం కింద డిఆర్డిఎ, మెప్మా పరిధిలోని 26,012 స్వయం సహాయక సంఘాలకు చెందిన 2,53,077 మహిళా లబ్ధిదారులకు రూ. 167.41 కోట్లు జమ చేశామని ఉమ్మడి జిల్లాపరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ ఆసరా 4వ విడత పథకం క్రింద జిల్లాలోని డిఆర్డిఎ, మెప్మా పరిధిలోని 26,012 స్వయం సహాయక సంఘాలకు రూ. 167.41 కోట్లు జమ చేశామన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 3046 స్వయం సహాయక పొదుపు సంఘాలకు 20.90 కోట్లు, బనగానపల్లిలో 4289 స్వయం సహాయక పొదుపు సంఘాలకు 28.33 కోట్లు, డోన్ లో 3031 స్వయం సహాయక పొదుపు సంఘాలకు 17.82 కోట్లు, నందికొట్కూర్ లో 4077 స్వయం సహాయక పొదుపు సంఘాలకు 27.31 కోట్లు, నంద్యాలలో 2001స్వయం సహాయక పొదుపు సంఘాలకు 13.95 కోట్లు, పాణ్యంలో 1347 స్వయం సహాయక పొదుపు సంఘాలకు 64.01 కోట్లు, శ్రీశైలంలో 3226 స్వయం సహాయక పొదుపు సంఘాలకు 21.46 కోట్ల రూపాయలు వెరసి మొత్తం 21,017సంఘాలకు చెందిన 2,09,707మంది మహిళా లబ్ధిదారుల ఖాతాల్లో 136.61 కోట్లు నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. మెప్మా పరిధిలో ఆళ్లగడ్డ పట్టణంలో 718



స్వయం సహాయక పొదుపు సంఘాలకు 5.00 కోట్లు,ఆత్మకూరుపట్టణంలో 346 స్వయం సహాయక పొదుపు సంఘాలకు 1.75 కోట్లు, డోన్ పట్టణంలో 778 స్వయం సహాయక పొదుపు సంఘాలకు 4.58 కోట్లు, నందికొట్కూరు పట్టణంలో 710 స్వయం సహాయక పొదుపు సంఘాలకు4.40 కోట్లు, నంద్యాల పట్టణంలో 2454 స్వయం సహాయక పొదుపు సంఘాలకు 15.46 కోట్లు వెరసి మొత్తం 5006 సంఘాలకు చెందిన 43,490 మంది మహిళా లబ్ధిదారులఖాతాల్లో 31.22 కోట్ల రూపాయలు నేరుగా జమ చేశామని ఉమ్మడి జిల్లాపరిషత్ చైర్మన్ తెలిపారు..అనంతరం ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ అభివృద్ధి సలహాదారుడు హబీబుల్లా , రాష్ట్ర హస్తకళల డైరెక్టర్, ఏపీఎస్ డిసిఎల్ డైరెక్టర్, రాష్ట్ర బెస్త సంక్షేమ సంఘం డైరెక్టర్, డిఆర్డిఎ పిడి తదితరుల చేతుల మీదుగా స్వయం సహాయక సంఘాల మహిళలకు చెక్కును అందజేశారు.

## ఆళ్లగడ్డలో నేతాజీ జయంతి వేడుకలు



చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 23 విభారె న్యూస్ :– భారత స్వాతంత్ర సమరయోధుడు, జైహింద్ స్ఫూర్తిదాత, ఆజాద్ హింద్ ఫౌజ్ దళపతి నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి ఆళ్లగడ్డ అపుస్మ నంద్యాల డివిజన్ అధ్యక్షులు టి అమిర్ భాష ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఆళ్లగడ్డ పట్టణంలోని లోని ప్రజ్ఞ హైస్కూల్లో చైర్ పర్సన్ హేమలత రెడ్డి ఆధ్వర్యంలో హెచ్ ఎమ్ భాష, ప్రైమరీ ఇన్చార్జి ఈశ్వర్, అధ్యాపకులు కృష్ణయ్య, మాధవి, భావన, రాఘవి, పిఈటి రాజులు విద్యార్థులతో కలిసి నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమిర్ భాష మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో సమరయోధులలో జయంతి తప్ప వర్ధంతి లేని నాయకుడు సుభాష్ చంద్రబోస్ జైహింద్ స్ఫూర్తిదాత ఆజాద్ హింద్ ఫౌజ్ దళపతి అన్నారు.

## కర్నూల్ కేంద్రీయ విద్యాలయంలో ఘనంగాచిత్రలేఖన పోట





కర్నూల్ కేంద్రీయ విద్యాలయంలో 23/1/2024న చిత్రలేఖన పోటీ ఘనంగా జరిగింది. కేంద్రీయవిద్యాలయాలతో పాటు నవోదయ మరియు స్థానిక ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల నుండి 9నుండి 12 చెందిన వందమంది విద్యార్థులకు ఈ పోటీలో పాల్గొన్నారు. ప్రధానమంత్రి "పరీక్షా పేచ్చర " లోని మంత్రాలతో పాటు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆదిత్య యల్ –1 భారత్ క్రీడా విజయం మొదలయిన అంశాలతో ఒకటి ఎన్నుకొని విద్యార్థులు వారి ప్రతిభను ప్రదర్శించారు. ఇందుకు అవసరమైన పెయింటింగ్ కిట్ ను ఫలహారమును విద్యార్థులకు ఏర్పాటు చేశారు. గెలుపొందిన వారికి ఆకర్షణీయమైన బహుమతులు ఇవ్వబడును.కేంద్రీయ విద్యాలయ సంఘటన్ వారి ఆదేశాలమేరకు ఈ పోటీ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ప్ ప్రియదర్శిని, చిత్రలేఖన ఉపాధ్యాయుడు సిరివెళ్ళ ప్రగతికుమార్ తెలిపారు

## కాళీకాంభ అమ్మవారికి బంగారు పూలతో అర్చన, అభిషేకం

.విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 23–రాష్ట్రంలోని ప్రజలందరికీ శివయ్య ఆశీస్సులు కలగాలని నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు మంగళవారం కాళికాంభ దేవాలయం లో పూజలు నిర్వహించారు..నంద్యాల పట్టణం లోని శ్రీ కాళికాంబ దేవస్థానంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కశెట్టీ చంద్రశేఖర్,నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు బింగుమళ్ల శ్యామ్ సుందర్ గుప్త ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శివయ్య కు అభిషేకం, కాళికాంబ అమ్మవారికి బంగారు పూలతో అర్చన చేశారు.వేద పండితులు ఆశీర్వాదం తీసుకున్నారు.ఆలయ కమిటీ చైర్మెన్ ఆరవేటి వాసు సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలు అందరూ సుఖంగా ఉండాలని పూజలు చేశానని అన్నారు.కరోనా, వరదలు, వర్షాభావ పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు.శాస్త్రం ప్రకారం సంక్రాంతి నుంచి రాజకీయం గా,వ్యాపారపరంగా,వర్షాల పరంగా ప్రజలకు ఇబ్బందులు వుండవని పండితులు అంటున్నారని తెలిపారు .ఈ కార్యక్రమంలో గంగాధర్,బాలన్న తదితరులు పాల్గొన్నారు.



## గురువారం పౌర్ణమి సందర్భంగా సూర్యనారాయణ స్వామి దేవాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతం..



విభారెన్యూస్ జనవరి 23 కర్నూలు (జిల్లా ప్రతి నిధి).. 25–01–2024 గురువారం పౌర్ణమి సందర్భంగా శ్రీ సూర్య నారాయణ దేవాలయంలోశ్రీ రమా సహిత శ్రీ సత్య నారాయణ స్వామి వ్రతం జరుగును..కావున భక్తులు శ్రీ సత్య నారాయణ స్వామి వారిని సేవించి ఇష్ట కామ్యార్థ సిద్ధి పొందగలరు..గమనిక :–ప్రధానంగా వ్రతం చేసే వాళ్ళు దయచేసి ఉదయం 9:30 గంటలకు గుడి లో సిద్ధం గా ఉండగలరు..వ్రతం ప్రధానంగా –750/–వ్రత సంకల్పం–116/–సంప్రదించండి :–శ్రీధర్ శర్మ–799520 2082దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు.. 8896123777..

## అన్న వైసీపీ కర్నూలు అభ్యర్థిగా అబ్దుల్ సత్తార్..



విభారె న్యూస్ జనవరి 23 కర్నూలు (జిల్లా ప్రతి నిధి). కర్నూలు నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు అన్న వైసీపీ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ అబ్దుల్ సత్తార్ (ఏఎస్ఆర్) మంగళవారం ప్రకటించారు. కర్నూలు నగర ప్రజల సమస్యలు పరిష్కరించి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీల్లో రాజకీయ, ఆర్థిక, సామాజిక చైతన్యం కలిగించడం కోసమే తాను ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. తనకు ఓటేసి గెలిపించాలని, కర్నూలు నగర సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో పోరాడతానని అన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు..



విభారె న్యూస్ జనవరి 23 గోనెగండ్ల.టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ఎమ్మిగనూరు నియోజక వర్గం గోనెగండ్ల మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే జయ నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గోనెగండ్ల మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరుద్ర నక్షత్రం సందర్భంగా గౌరీ శంకర్ స్వామి వారికి ప్రత్యేక పూజలు....



విభారె న్యూస్ జనవరి 23 కర్నూలు (జిల్లా ప్రతినిధి).శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ఆశీస్సులతో శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో మంగళవారం రోజు శ్రీ గౌరీ శంకర స్వామి వారికి ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రాతఃకాలం నుంచి రుద్రాభిషేకములు, అన్నాభిషేకం జరుపబడినది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190